క్లుప్తంగా

దివ్యాంగురాలికి ఎమ్మెల్యే చేయూత


ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: ఆధ్యాత్మిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సాపూర్‌లోని సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేసేందుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డిలు పలువురు నాయకులతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధి వినయ్‌సాగర్ మాట్లాడుతూ.. పట్టణంలోని సునీతారెడ్డి కాలనీకి చెందిన ఓ దివ్యాంగురాలు దుర్గ చాలా కష్టాల్లో ఉందని ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే ఆమెకు రూ. 60 వేల సాయం అందజేశారు.

ముప్పారం గ్రామానికి బస్సు ప్రారంభం


బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి సంగారెడ్డి ఆర్టీసీ డిపో నుంచి బస్సు వేయడంతో బుధవారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రారంభించారు.

దాతలు, ప్రభుత్వ సాయంతో అభివృద్ధి


గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో నిర్మించిన బగలాముఖీ ఆలయ అభివృద్ధికి దాతలు, ప్రభుత్వం సాయం చేస్తున్నట్లు బగలాముఖి ట్రస్ట్ సభ్యులు, ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆలయం వద్ద బ్రాహ్మణుల నివాసం కోసం రెండు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రూ.10 లక్షల 8 వేల మంజూరు చేశారు. అందుకు సంబంధించి భూమి పూజ బుధవారం చేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన జెడ్పీటీసీ మహేశ్‌గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు సంతోషశర్మ, పీఆర్ ఏఈ భాస్కర్ రావు, కాంట్రాక్టర్ కిషన్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు కొండల్, తదితరులు ఉన్నారు.

రామాయంపేట సీఐగా లక్ష్మీబాబు

రామాయంపేట(మెదక్): రామాయంపేట సీఐగా లక్ష్మీబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన సీఐ చంద్రశేఖర్‌రెడ్డి కరీంనగర్ జిల్లాకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో అదే జిల్లా నుంచి వచ్చిన లక్ష్మీబాబు బాధ్యతలు స్వీకరించారు.

రైసుమిల్లుల ఏర్పాటు నిర్ణయం హర్షం

నర్సాపూర్: ప్రభుత్వం జిల్లాల వారీగా రైసుమిల్లులు ఏర్పాటు చేయాలని నిర్ణయించడంపై బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం మాట్లాడారు. జిల్లాకో రైసుమిల్లు ఏర్పాటు చేస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న నాయకులు

తూప్రాన్: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా డివైడర్ మధ్యలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆధ్యాత్మిక దినోత్సవం


టేక్మాల్ రామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్


రామాయంపేట(మెదక్): ఆలయంలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్


పెద్దశంకరంపేట(మెదక్): శివాలయంలో..

టేక్మాల్(మెదక్): ప్రజాసంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా బుధవారం మండల కేంద్రం టేక్మాల్ రామలింగేశ్వరాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. దేవాలయాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించి ఎన్నో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దారన్నారు.


నర్సాపూర్‌లోని శివాలయంలో హారతి తీసుకుంటున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పరిశీలన

మండల కేంద్రం టేక్మాల్‌లోని రామేశ్వర కుచ్చేలోని గోదాం ప్రాగణంలో జర్నలిస్టుల ఇళ్ల కోసం స్థలాన్ని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పరిశీలించారు. జిల్లా అధికారుల ఆదేశాలతో పల్లెప్రకృతి వనాన్ని మరోచోటుకి మార్చి, జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలకు సిద్ధం చేయాలని తహసీల్దార్ మధుసుదన్, ఎంపీపీ స్వప్న, సర్పంచ్ సుప్రజాకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఈఓ కమలాబాయి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, నాయకులు సలీమ్, భాస్కర్, రవి, శ్రీధర్‌రెడ్డి, సిద్ధయ్య, బసంత్‌రావు, మల్లేశం, కిషన్, వసీమ్, మాణిక్యం, సల్లావుద్దీన్, రాములు, ఇర్షద్, సాయిలు, యాదయ్య తదితరులు ఉన్నారు.

నర్సాపూర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక ఉత్సావాలు చేపట్టాలని ప్రభుత్వం సూచనల మేరకు పట్టణంలో పలుచోట్ల పూజలు, ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి పట్టణంలోని శివాలయంలో వీరప్ప గురూజీ ఆధ్వర్యంలో పూజలు చేశారు. కాగా పట్టణంలోని షంబుల్ షహీద్ బాబా దర్గాలో ముత్తవలీ యూనూస్‌ఖాన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేపట్టారు. అనంతరం పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఫాదర్ రెవరెండ్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. పూజలు, ప్రార్థనలలో బీఆర్ఎస్ నాయకులు మన్సూర్, వెంకట్‌రెడ్డి, శేఖర్, భిక్షపతి, హబీబ్‌కాన్, సత్యంగౌడ్, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, కౌన్సిలర్లతో కలిసి అయ్యప్పస్వామి ఆలయం, మహంకాళీ ఆలయం, మజీద్, చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సరాపు యాదగిరి, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, సుందర్‌సింగ్, అనిల్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): భగవంతుడి దయతో తెలంగాణ అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప, దూప నైవేద్యాలకు ఎంపికైన ఆలయాలకు సంబంధించి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ బాలమణినరేందర్, ఎంపీటీసీ దశరథ్, ఈఓ శ్రీనివాస్, ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


కొల్చారం(నర్సాపూర్):కొల్చారం జైన్ మందిరంలో ..


ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్


శివ్వంపేట(నర్సాపూర్): ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ ఆలయ అర్చకులను సన్మానిస్తున్న ఎంపీడీఓ శశిప్రభ


నిజాంపేట(మెదక్): చల్మెడలో..


కాళ్లకల్ బంగారమ్మ ఆలయంలో..


తూప్రాన్: మల్కాపూర్‌లో..


కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో ..

జయశంకర్ సేవలు మరువలేనివి


నర్సాపూర్: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు


టేక్మాల్‌లో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

నర్సాపూర్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం పురస్కరించుకొని పట్టణంలో నివాళులర్పించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కృపాచారి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌చారి, నాయకులు సదానంద్‌చారి, కాళిదాస్, ఆంజనేయులు, ప్రవీణ్‌చారి, శ్రీరాములు, అనిల్, నరసింహచారి, ప్రకాష్‌చారి, అంజయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణకు అందించిన సేవలు మరువలేనివని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తెలిపారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రం టేక్మాల్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వప్న, సర్పంచ్ సుప్రజా, తహసీల్దార్ మధుసుదన్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, నాయకులు సిద్ధయ్య, భాస్కర్, రవి, శ్రీధర్‌రెడ్డి, సలీమ్, బసంత్‌రావు, మల్లేశం, కిషన్, వసీమ్, మాణిక్యం, సల్లావుద్దీన్, అశోక్, చంద్రశేఖర్, సత్యనారాయణ, రాములు, ఇర్షద్, రజాక్, సాయిలు, యాదయ్య, వసంత్ తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి


అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న గడా ముత్యంరెడ్డి


పాఠశాలలో హాస్టల్ నుంచి టిఫిన్ బాక్స్‌ల్లో తెచ్చుకున్న భోజనం తింటున్న విద్యార్థులు

తూప్రాన్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని గడా ముత్యంరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలేదన్న విషయం తెలుసుకున్న గడా ముత్యంరెడ్డి బుధవారం విచారించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో రెండు రోజుల క్రితం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తరగతులను బహిష్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను సమస్య అడిగి తెలుసుకున్నారు. కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా గడా ముత్యంరెడ్డి రెండు, మూడు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని ఎంఈఓ బుచ్చానాయక్, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, కమిషనర్ మోహన్‌లను ఆదేశించారు.

కొత్తచెరువుతండాలో ఘనంగా బోనాలు


బోనాలతో మహిళలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తచెరువుతండాలో గిరిజన మహిళలు జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద బోనాలు ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ పద్మ దూద్యానాయక్‌తోపాటు తండావాసులు దేవతామూర్తులకు బోనాలను ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఏడీ దశరథ్, యూత్ సభ్యులు దేవిసింగ్, గోపాల్, సికందర్, చందర్, ధన్‌సింగ్, రమేశ్, శరత్, నర్సింగ్, కుమార్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

శివ్వంపేట(నర్సాపూర్): నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమి విరాళం ఇచ్చిన దాతలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సన్మానించారు. మండలంలోని టిక్యా దేవమ్మ గూడెం పంచాయతీ భవన నిర్మాణానికి 4 గుంటల భూమి విరాళం ఇచ్చిన దిప్లానాయక్, పూర్యానాయక్‌లను సన్మానించారు. సర్పంచ్ రాంసింగ్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా చెరువు శిఖం భూముల్లో నుంచి మట్టి తవ్వకాలు చేస్తున్నా.. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని చిన్నగొట్టిముక్ల సర్పంచ్ బాలమణి ఆరోపించారు.

సంక్షిప్త వార్తలు

◆ **కొనసాగుతున్న దీక్షలు**

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు బుధవారం నాటికి 87వ రోజుకు చేరుకున్నాయి. డివిజన్ సాధించే వరకు విశ్రమించమని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే డివిజన్ మంజూరు చేయాలని అఖిలపక్షం ప్రతినిధులు డిమాండ్ చేశారు.

◆ **టీడీపీ ఇన్‌చార్జ్ నియామకం**

నర్సాపూర్: టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నర్సాపూర్‌కు చెందిన రమణరావును నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ.. నియజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

◆ **ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు**

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ జయప్రకాశ్ తెలిపారు. పదో తరగతి పాసైన విద్యార్థులు ధ్రువ పత్రాలతో హాజరై జూన్ 26 వరకు ప్రవేశాలు పొందవచ్చని సూచించారు.

◆ **నేడు శివ్వంపేటలో సర్వసభ్య సమావేశం**

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట మండల సర్వసభ్య సమావేశం గురువారం జరుగుతుందని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఎంపీడీఓ నవీన్‌కుమార్ తెలిపారు. ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు.


నేడు నార్సింగిలో ..

రామాయంపేట(మెదక్): నార్సింగి ఎంపీపీ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ సబిత తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

◆ **నోట్ బుక్స్ పంపిణీ**

నిజాంపేట(మెదక్): మండలంలోని నందిగామ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం హెచ్ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ... వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు రామచంద్రం, శ్రీమతి జగదాంబ గ్రామం అక్కనపేట వారి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రీతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం**



చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బుధవారం చిన్నశంకరంపేట హనుమాన్ ఆలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్చకులు సీఎం కేసీఆర్‌కు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అర్చక పురోహితులు సంతోష్‌శర్మ, రాజేశ్వర్‌వర్మ, విశ్వేశ్వర్, శ్రవణ్‌కుమార్, రాజేశ్వర్, సురేశ్, త్రిశులపానిశర్మ, కాశీనాథ్‌శర్మ ఉన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రం, కృష్ణ, ఆంజనేయులు, నారాయణ, మహేశ్ ఉన్నారు.

న్యూట్రీగార్డెన్స్ ఏర్పాటు చేయాలి

సీడీపీఓ హేమభార్గవి


రికార్డులు పరిశీలిస్తున్న సీడీపీఓ హేమభార్గవి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో న్యూట్రీగార్డెన్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నర్సాపూర్ సీడీపీఓ హేమభార్గవి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని జగ్గంపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె అంగన్‌వాడీ టీచర్ షహనాజ్‌తో పిల్లల ఎదుగుదల, ప్రీస్కూల్ పిల్లలకు నిర్వహించే కార్యక్రమాలను అడిగారు. వయసుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ సంతోషిమాత ఉన్నారు.

యోగాతో ఆరోగ్యం.. ఆనందం

జిల్లా వ్యాప్తంగా బుధవారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా శిక్షకులు యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఆనందంగా ఉండడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


కొల్చారం(నర్సాపూర్): రంగంపేట పాఠశాలలో యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు


కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో ..


చేగుంట(తూప్రాన్): యోగా చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు


పెద్దశంకరంపేటలో..



రేగోడ్(మెదక్): మోడల్ స్కూల్‌లో ..


అల్లాదుర్గం జెడ్పీ బాలుర పాఠశాలలో ..


నిజాంపేట ఉన్నత పాఠశాలలో ..


మెదక్‌జోన్: యోగా దినోత్సవం సందర్భంగా ఆసనాలు వేస్తున్న దృశ్యం


టేక్మాల్ మోడల్ స్కూల్‌లో ..